క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ కన్వీనర్‌గా కాలనీ చిన్న



పీలేరు : వైఎస్సార్ సీపీ ఎస్టీసెల్ మండల కన్వీనర్‌గా కాలనీచిన్న నియమితులయ్యారు. గత పదేళ్లుగా కాలనీ చిన్న వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గత ఏడాది నుంచి ఎస్టీ సెల్ మండల కన్వీనర్‌గా ఉన్న ఆయన్ను రెండో సారి అదే పదవి అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి ఎస్టీ సెల్ కన్వీనర్‌గా పదవి అప్పగించడంతో బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

గుర్రంకొండ: మండల కేంద్రమైన గుర్రంకొండలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటేశులు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం ఉదయం పట్టణంలోని నబీకాలనీ నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి విచ్చేస్తారని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

విరాళాల సేకరణ

మదనపల్లె సిటీ: సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థులు విరాళాలు సేకరించారు. రూ.5,400 నగదును సైనిక సంక్షేమ శాఖ, విజయవాడకు డీడీ రూపంలో పంపనున్నట్లు కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణవేణి, అధ్యాపకురాలు మోహన్‌వల్లి తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

వాల్మీకిపురం: తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన క్యాలెండర్లను సోమవారం స్థానిక శ్రీ పట్టాభి రామాలయంలో ఆవిష్కరించారు. ఉదయం ఆలయంలో క్యాలండర్లను స్వామి వారి వద్ద ఉంచి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా టీటీడీ క్యాలండర్లను తీసుకొచ్చిందని, ప్రజలు రామాలయంలో టీటీడీ క్యాలండర్లను కొనుగోలు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నాగరాజ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కేవీపల్లె : మండలంలో పని చేస్తున్న విద్యాశాఖ సమగ్ర కాంట్రాక్టు, అవుట్‌సోర్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీసీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ అన్నారు. సోమవారం స్థానిక విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో పని చేస్తున్న ఏ ఒక్క క్యాడర్ ఉద్యోగికి వేతనం పెంచకపోవడం బాధాకరమన్నారు. సమగ్ర శిక్షలో పదిహేను సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, సీఆర్‌ఎంటీ సాహిత్య విద్యా ఉపాధ్యాయులు, మెసేంజర్స్‌కు సంబంధించి పదిహేను రకాల న్యాయమైన సమస్యల పరిష్కరించాల్సి ఉందన్నారు. ఏపీసీపీఎస్‌ఈఏ నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

పీలేరు రూరల్ : స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఐదు మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తిరుపతి సత్య ఇన్ఫోటిక్ కంపెనీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించి సదర్ ల్యాండ్‌గ్లోబల్ కంపెనీకి రూ. 3.5 లక్షల వార్షిక వేతనంతో ఐదుమందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. సత్య ఇన్ఫోటిక్ ఎండీ గిరీష్‌కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా సీఎం జగన్



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి

మదనపల్లె : రాష్ట్రంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి అమలుచేయనన్ని సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగన్నరేళ్లలో అమలుచేశారని, అన్నివర్గాల ప్రజలకు సంక్షేమాన్ని చేరువ చేశారని మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకా చలపతి అన్నారు. సోమవారం పట్టణంలోని వడ్డిపల్లె సచివాలయ పరిధిలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల డిజిటల్‌బోర్డును ఆవిష్కరించడంతో పాటుగా స్థానికంగా వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. రానున్న సాధారణ ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. కౌన్సిలర్లు షేక్‌షబానా, ఈశ్వర్ నాయక్, ఎస్సీ.రమణ, జేసీఎస్ కన్వీనర్ బావాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్.ఇర్ఫాన్, రహంతుల్లా, షరీఫ్, రాయల్‌ఎంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఆత్మీయ పలకరింపులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



బూచిపల్లి పర్యటనలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సువర్ణ పాలన అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కిందని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని బూచిపల్లి, సంపతికోట గ్రామాల వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రెండు గ్రామాల ప్రజలు, నాయకులతో మమేకమయ్యారు. సిమెంటు రోడ్లు, పైప్‌లైన్, మురికి కాలువలు, జగనన్న కాలనీలో మౌళిక వసతుల ఏర్పాటు చేయాలని పలువురు కోరగా తక్షణం పనుల వేగవంతానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. బూచిపల్లిలో ప్రభుత్వ స్థలం ఆక్రమణలకు గురవుతోందని సర్వే చేయించి ప్రజల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు అయ్యేలా చూడాలని పలువురు కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగనన్న ప్రజలంతా మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. మహమూద్, డ్రిప్ రమణ, కుమార్‌రెడ్డి, అనిత, శ్రీరాములురెడ్డి, రామిరెడ్డి,కిట్టన్న, శంకర్‌రెడ్డి, కుంచె శీనూ,మధు, రఘు, ఏకేఆర్, వేంపల్లి రమణ,వెంకటేష్, మెకానిక్ చంద్ర, నారాయణరెడ్డి, ఉత్తన్న పాల్గొన్నారు.

కేసు నమోదు చేయండి..

బూచిపల్లిలోని ఓ మహిళా సంఘానికి సంబంధించిన సభ్యులు మూకుమ్మడిగా వచ్చి తమ సమస్య వివరించారు. ఫోర్జరీ సంతకాలు, కొత్త సభ్యురాళ్లకు తమ గ్రూపు పేరిట రుణాలు మంజూరు చేసి తమను నిలువునా ముంచారని వాపోయారు. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే గతంలో పని చేసిన ఏపీఎం, సీసీ, సంఘమిత్రలపై తక్షణం ఛీటింగ్ కేసు నమోదు చేయాలని ఎస్ఐ రవీంద్రబాబును ఆదేశించారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులను సస్పెండ్ చేయాలని డీఆర్‌డీఏ ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు.

సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



ప్రభుత్వ సంక్షేమ లబ్ధిని వివరించి మరోసారి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతున్న ఎమ్మెల్యే

కలికిరి: ప్రజా సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే ప్రజలు మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మునెళ్లపల్లి, టి.సంగ్రావారిపల్లి గ్రామ పంచాయతీల్లోని మూరేవాండ్లపల్లి, రామాపురం, మునెళ్లపల్లి, కందుకూరివారిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి పర్యటించిన ఎమ్మెల్యే చింతల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ లబ్ధితో కూడిన బుక్‌లెట్‌ను అందచేసి, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ప్రతి ఇంటికి రూ.లక్ష రూపాయలు నుంచి అత్యధికంగా రూ.10లక్షల వరకూ కూడా లబ్ధి చేకూరిందని, ఇప్పటివరకు గతంలో ఏ ప్రభుత్వం ప్రజలకు ఇలాంటి మేలు చేయలేదన్నారు. ఆర్థిక పరిస్థితులకు సైతం లెక్క చేయకుండా ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎంకే దక్కిందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు మరో సారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. విద్యుత్ పోల్‌లు, వ్యవసాయ భూముల ఆన్‌లైన్ నమోదు, ఎస్‌హెచ్‌జీ రుణాలు, డ్రైనేజీ కాలువలు, సిమెంటు రోడ్లు, తాగునీరు, తదితర సమస్యలపై ప్రజల నుంచి వినతులు వచ్చాయి. దీనిపై స్పందించిన ఎమ్మె ల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మార్క్‌ఫెడ్ మా జీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీకర్‌రెడ్డి, తహశీల్దారు భాగ్యలత, ఎంపీడీఓ గంగయ్య, ఎంపీటీసీ సభ్యురాలు షాహీనా, మాజీ ఎంపీటీసీ సభ్యు డు ప్రభాకరయ్య, నాయకులు వీరభద్రయ్య, రెడ్డికుమార్, సిద్దయ్య, రఘు, నగేష్, రామలింగేశ్వర, నూరుల్లా, నాగార్జున, రవికుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాత సీఎం జగన్

తంబళ్లపల్లె: పేదల ఆరోగ్య ప్రదాతగా దేశ చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోతారని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి అన్నారు. కుటుంబంలోని ఒకరి సెల్‌ఫోన్‌లో ఆరోగ్యశ్రీయాప్‌ను డౌన్‌లోడ్ చేస్తామన్నారు. ఎంపీడీఓ సురేంద్రనాథ్, డాక్టర్ అనుపమ, సింగిల్‌విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ మల్లి రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక చట్టాలు



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ సుజాత

మదనపల్లె సిటీ: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు అమలు చేస్తోందని సీడీపీఓ సుజాత అన్నారు. సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై మండల స్థాయి అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలపై అన్ని గ్రామాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ లక్ష్మి, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, సీఎంఎం రవి, ఫోర్డు కో-ఆర్డినేటర్ ప్రమీల, రాధారాణి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో మైనారిటీలకు పెద్దపీట



మాట్లాడుతున్న ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం

కలికిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేశారని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. కలికిరి పట్టణంలో ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సామాజిక న్యాయం చేతలలో చేసి చూపుతోందని, గత టీడీపీ హయాంలో అన్ని విధాలుగా మైనారిటీలకు మొండిచేయి చూపారని విమర్శించారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తొలిదశలో ఐదుగురు మైనారిటీలకు మంత్రి పదవులు, మరో నలుగురిని ఎంఎల్‌సీలుగా, 13 మందికి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయించిందన్నారు. ముస్లింలకు ప్రాధాన్యత కల్పిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మైనార్టీలు ఆదరించాలని కోరారు.

మోడల్ పేపర్స్ పంపిణీ

పీలేరురూరల్ : పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో మోడల్‌పేపర్స్ పంపిణీ చేశారు. సోమవారం స్థానిక కోటపల్లె బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు ఎస్‌ఎస్‌సీ మోడల్ పేపర్స్ 2024ను అందించారు. జిల్లా నాయకులు శివారెడ్డి, అక్రమ్ బాషా, విశ్వనాథరెడ్డి, మండల నాయకులు సురేష్‌రెడ్డి, వేణుగోపాల్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

యోగా ఆధ్వర్యంలో పంచకర్మ చికిత్స

పీలేరు : స్థానిక షీ యోగా సంస్థ ఆధ్వర్యంలో పంచకర్మ చికిత్స అందిస్తున్నట్లు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్. లక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక షీ యోగా కార్యాలయంలో యోగాసనాలు, వ్యాయామ మెలకువలు, ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ శ్రీ సురక్ష పంచకర్మ చికిత్సాలయ్ ఆధ్వర్యంలో మోకాళ్ల అరుగుదల నివారణ చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నాడీ వైద్య నిపుణులు కొండా పూర్ణరాజేశ్వరి, యోగా గురువులు సుధాకర్, వివిధ విద్యా సంస్థల నిర్వాహకులు ఉమారమాదేవి, మాధవి పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

నిమ్మనపల్లె : కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నరసింహులు అన్నారు. సోమవారం మండలంలోని రెడ్డివారిపల్లె, బండ్లపై గ్రామాల్లో సర్పంచులు ఎస్.రెడ్డెమ్మ, వెంకటరత్న ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. ముందుగా అధికారులతో కలిసి ఎంపీపీ, సర్పంచులు యాత్ర వాహనానికి జెండా ఊపి స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ రమేష్‌బాబు, ఎంఈఓ నారాయణ, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ దివాకర్, ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ కుమార్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి కూరగాయలకు మంచి గిరాకీ

వాల్మీకిపురం: ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలకు మంచి డిమాండ్ ఉందని తహశీల్దార్ ఫిరోజ్‌ఖాన్, ఏడీఏ వాణిశ్రీ, ఏఓ హేమలత, ఏసీ రూతు అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మార్కెటింగ్ స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిలో పండిన కూరగాయలు, ఆకుకూరలు తినడం వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. రసాయనలతో కూడిన పంటలు తినడం వల్ల ఆరోగ్య దెబ్బ తింటుందన్నారు.ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయంలో రైతులు పండించే కూరగాయల స్టాల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఏపీఎం నరసింహులు, ఏవో నవీన్ కుమార్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సంస్కృతిని కాపాడుకోవాలి

మదనపల్లె సిటీ: భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆర్డీఓ మురళి అన్నారు. సోమవారం స్థానిక బీటీ కాలేజీలో థిల్లానా సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి హైటెక్ యుగంలో సాంస్కృతిక కార్యక్రమాలు కనుమరుగైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు కళపై అభిమానంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. థిల్లానా నిర్వాహకులు వెంకటేష్, సినీ సింగర్ రేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీపై అవగాహన పెంచాలి

కలకడ: ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి రూ.25లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తోందని.. సీఎం చేపట్టిన ఈ కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ శ్రీదేవి, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియోకాన్ఫరెన్స్ ద్వార ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన కార్యక్రమం వీక్షించి సందేశాన్ని విని గ్రామ స్థాయిలో చేపట్టవలసిన కార్యక్రమాలను వివరించారు. తహసీల్దార్ ప్రదీప్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మదనపల్లె : పేదవాడికి ఆరోగ్యశ్రీని మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25లక్షలకు పెంచుతూ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని చైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సిబ్బందితో కలిసి వీక్షించారు. కొత్త ఫీచర్లతో మరింత మెరుగ్గా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆరోగ్యశ్రీ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏసయ్య రాక కోసం చర్చిలు అందంగా ముస్తాబయ్యాయి. మందిరాల ఎదుట.. ఇంటి ముంగిట భారీ క్రిస్మస్ ట్రీలు వెలిశాయి. స్టార్లు తళుక్కుమంటున్నాయి.
ప్రేమతో బహుమతులు ఇవ్వడానికి శాంటా క్లాజ్ (క్రిస్మస్ తాత) సిద్ధంగా ఉన్నారు.
మదనపల్లె నియోజకవర్గంలో సెమీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి.

హ్యాపీ.. హ్యాపీ.. సెమీ క్రిస్మస్

క్రీస్తు జనన వృత్తాంతాన్ని గుర్తు చేస్తూ సాగుతున్న వేడుకలు





జేసీఎం చర్చిలో భారీ క్రిస్మస్ స్టార్

మదనపల్లె సిటీ: క్రిస్మస్ వేడుకలు మొదలయ్యాయి. క్రీస్తు జనన వృత్తాంతాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు క్రిస్మస్ సన్నాహ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పాటలతో ప్రతి గృహాన్ని సందర్శిస్తూ దైవ సందేశాన్ని వినిపిస్తున్నారు. క్రైస్తవులు ఈ నెల రోజుల పాటు చర్చిలలో ప్రత్యేక కార్యక్రమాలతో పాటు ప్రార్థనలు నిర్వహిస్తారు. దేవుడు మనిషిపై చూపిన ప్రేమకు ప్రత్యుపకారంగా చేయటమే క్రిస్మస్ ఉద్దేశంగా భావిస్తారు. చివరి వారంలో స్నేహితులు, రక్తసంబంధీకులు, సంఘం వారితో కలిసి ప్రేమ విందు జరుపుకుంటారు.

సెమీ క్రిస్మస్ ప్రత్యేకతలు

నెల రోజుల పాటు వివిధ సంఘాలు, చర్చిల్లో ఆరాధనలు జరుగుతాయి. క్రీస్తు పుట్టుక విశిష్టత తెలియజేస్తూ కేరల్స్ నిర్వహిస్తారు.

గ్రీటింగ్ కార్డుల ద్వారా ఆప్తులకు శుభాకాంక్షలు తెలుపుతారు. ప్రత్యేక గీతాలు ఆలపిస్తారు. చర్చిలు, గృహాల ముందు క్రిస్మస్ స్టార్‌లను ఏర్పాటు చేస్తారు. జిల్లాలోని మదనపల్లె, వాల్మీకిపురం, పీలేరు, రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లో చర్చిల్లో 10 రోజుల నుంచి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

ప్రేమకు ప్రతి రూపం సెమీ క్రిస్మస్



క్రిస్మస్ పర్వదినానికి నెల రోజుల ముందు నిర్వహించే వేడుకలను సెమీ క్రిస్మస్‌గా గుర్తిస్తాం. ప్రేమకు ప్రతిరూపంగా వేడుకలు జరుగుతాయి. క్రీస్తు రాకను ముందుగానే గుర్తించిన ఎలిజబెత్, మరియమ్మలు అప్పట్లోనే సెమీ క్రిస్మస్ జరుపుకున్నారు. చర్చిలలో ఆరాధనలు, కేరల్స్ నిర్వహిస్తున్నాం.

–వరకుమార్, డివిజన్ సంఘ కాపరి,మదనపల్లె



అమ్మకానికి సిద్ధంగా ఉన్న క్రిస్మస్ స్టార్‌లు

కరాటే పోటీల్లో ప్రతిభ



కరాటే పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులు

రామసముద్రం: బెంగళూరులో సీఎంఆర్ హాల్లో సోటాకన్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే కుస్తిపోటీల్లో రామసముద్రం మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు సర్దార్‌బాషా కుమారుడు పలు విభాగాలలో ప్రథమస్థానం సాధించారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మండల విద్యార్థులు గెలుపొందినట్లు కరాటే మస్టార్ మంజునాథ్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానం గెలుపొందిన విద్యార్థులను ఏపి కరాటే అసోసియేషన్ అధ్యక్షులు టి.రామచంద్ర అభినందించారు.

నాణ్యతలేని పనులతోనే సమస్య

గుర్రంకొండ: మండలంలోని నడిమికండ్రిగ పంచాయతీ కొత్తపల్లె గ్రామంలో నాణ్యతలేని పైపులైను నిర్మాణపనులు చేయడం వల్ల పైపులైన్లు దెబ్బతిని తాగునీటి సమస్య నెలకొందని సర్పంచ్ సుబ్బమ్మ, ఎంపీటీసీబాబయ్యలు ఎంపీడీఓ వెంకటేశులుకు ఫిర్యాదు చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని వారు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జేజేఎం పథకం కింద తాగునీటి కొసం రూ. 6లక్షల నిధులు మంజూరయ్యాయని అన్నారు. గ్రామంలో గతంలో పంచాయతీ వారు ఏర్పాటు చేసిన నాణ్యమైన పైపులను తొలగించి నాణ్యతలేని పైపులతో పైపులైన్ నిర్మాణపనులు చేపట్టారన్నారు. తాగునీటి ట్యాంకు వద్ద ట్యాంకుకు పైపులైను కలపి కనెక్షన్ ఇవ్వలేదన్నారు. దీంతో గ్రామంలో నీటి సరఫరా జరిగిన సమయంలో పైపులైన్లు పగిలిపోయి నీరు వృథాగా వెళ్లిపోతోందన్నారు. ఈవిషయమై కాంట్రాక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఎంపీడీఓ వారికి హామీ ఇచ్చారు.

బలిజల అభ్యున్నతే సమితి ధ్యేయం

మదనపల్లె : నియోజకవర్గంలోని బలిజ కులస్థుల అభ్యున్నతికి పనిచేస్తూ, కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బలిజల ఆత్మగౌరవానికి ప్రతీకగా బలిజ సేవాసమితి నిలిచిందని అధ్యక్షులు బీపీఎల్.విజయ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి అన్నారు. సోమవారం బలిజసేవా సమితి 30వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక కార్యాలయంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో, మల్లికార్జున సర్కిల్‌లోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలిజ సేవాసమితి అధ్యక్షులు బీపీఎల్.విజయకుమార్ మాట్లాడుతూ బలిజల చిరకాల కోరిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణను సాకారం చేయడంతో పాటుగా, త్వరలో కల్యాణమండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. బలిజ సేవాసమితి ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటు, కమ్యూనిటీ భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా కోరిన వెంటనే అనుమతులతో పాటు, ప్రభుత్వస్థలాన్ని మంజూరుచేయించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషా సహకారం మరువలేనిదన్నారు. సంఘం సభ్యులు విజయలక్ష్మీభాస్కర్, పగడాల సూర్యనారాయణ, రాజ్‌భవన్‌రాజా, జంగాలశివరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీఓ మురళి

మదనపల్లె : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ అన్నారు. సోమవారం సబ్ కలెక్టరేట్‌లో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలపై అర్జీలను సమర్పించారు. కార్యక్రమంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న ఆర్డీఓ వాటి పరిష్కారానికై అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ చైర్మన్ అవినీతిపై చర్యలు తీసుకుని, పదవి నుంచి తొలగించాలని కోరుతూ బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములు సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. రామసముద్రం మండలం నారిగానిపల్లె పంచాయతీ పూలకుంట్లపల్లెకు చెందిన మాజీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పూలకుంట్ల రెడ్డెప్ప రెవెన్యూ రికార్డులను ట్యాంపర్ చేయడం, భూ ఆక్రమణలు, బినామీ పట్టాలను రూపొందించడమే కాకుండా, దళితుల భూముల రికార్డులను తప్పుదారి పట్టించి, బినామీ వ్యక్తులతో సొంతం చేసుకుంటున్నారని అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఫిర్యాదుచేశారు.వీరితో పాటు పలువురు ఫిర్యాదులు చేశారు.

మున్సిపాలిటీలో.... మున్సిపాలిటీలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమిషనర్ ప్రమీల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు.

నమాజ్‌గుట్ట దారి సమస్య పరిష్కారం

మదనపల్లె : మండలంలోని బీకే.పల్లె శివాజీనగర్ నమాజుగుట్ట దారి సమస్యను ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ, తహసీల్దార్ మహబూబ్‌చాంద్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిష్కరించినట్లు సర్వేయర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం చీకలిగుట్ట నమాజ్‌గుట్టకు చెందిన ఈద్గా సభ్యులను, దారి సమస్యపై సబ్ కలెక్టరేట్ జగనన్నకు చెబుదాంలో అర్జీ ఇచ్చిన చీకలగుట్ట స్థానికులను ఇద్దరినీ ఒకచోటకు చేర్చి సమస్య పరిష్కారానికి కృషిచేశారు. శివాజీనగర్ మహిళాపోలీస్ రేఖ, గ్రామసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.